


# భరించు

**మూలవాక్యము:- మత్తయి 8:17**

**ఆ**యన మాట వలన దయ్యములను వెళ్లగొట్టి రోగులనెల్లను స్వస్థపరచెను. అందువలన ఆయనే మన బలహీనతలు వహించుకొని మన రోగములను భరించెనని ప్రవక్తయైన యెషయా ద్వారా చెప్పబడినది నెరవేరెను.

భరించే వాడిని భర్త అంటారు. క్రీస్తే సంఘమునకు భర్తయైయున్నాడని వాక్యము తెలియజేస్తుంది. సంఘము కొరకు యేసయ్య ఏమి భరించాడు. యేసయ్య కొరకు సంఘము ఏమి భరించాలి అన్న విషయాలను వాక్యములో గమనిద్దాం.

### ❖ మనమేమి భరించాలి?

**1. పాప శిక్షను భరించాలి:- లేవి 24:15**

మరియు నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము తన దేవుని శపించువాడు తన పాప శిక్షను భరింపవలెను.

**2. దోష శిక్షను భరించాలి:- ఆది 4:13**

అందుకు కయీను నా దోషశిక్ష నేను భరింపలేనంత గొప్పది.

### ❖ మన పాపమును యేసయ్య భరించటమే కాదు, మన కొరకు విజ్ఞాపన చేశారు:-

**యెష 53:12** కావున గొప్పవారితో నేనతనికి పాలు పంచిపెట్టెదను.ఘనులతో కలిసి అతడు కొల్లసొమ్ము విభాగించుకొనును, ఏలయనగా మరణము నొందునట్లు అతడు తన ప్రాణమును ధారపోసెను. అతిక్రమము చేయువారిలో ఎంచబడినవాడాయెను. అనేకుల పాపమును భరించుచు తిరుగుబాటు చేసిన వారిని గూర్చి విజ్ఞాపనము చేసెను.

### ❖ తను అనేకులను నిర్దోషులుగా చేశారు:-

**యెషయా 53:11** అతడు తనకు కలిగిన వేదనను చూచి తృప్తినొందును. నీతిమంతుడైన నా సేవకుడు జనుల దోషములను భరించి నకున్న అనుభవజ్ఞానము చేత అనేకులను నిర్దోషులుగా చేయును.

### ❖ యేసయ్య కొరకు మనమేమి భరించాలి?

**1. ఆయన నామము భరించాలి: అపో.కా 9:15**

అందుకు ప్రభువు నీవు వెళ్లుము, అన్యజనుల యెదుటను రాజుల యెదుటను ఇశ్రాయేలీయుల యెదుటను నా నామము భరించుటకు ఇతడు నేను ఏర్పరచుకొనిన సాధనమైయున్నాడు.

**2. ఆయన నిందను భరించాలి: హెబ్రీ 13:13**

కాబట్టి మనమాయన నిందను భరించుచు శిబిరము వెలుపలికి ఆయన యొద్దకు వెళ్లుదము.

ప్రభువా, నీ సేవకులకు వచ్చిన నిందను జ్ఞాపకము చేసికొనుము. బలవంతులైన జనులందరిచేతను నా యెదలో నేను భరించుచున్న నిందను జ్ఞాపకము చేసికొనుము.

**3. బలహీనుల దౌర్బల్యములను భరించాలి:- రోమా 15:1**

కాగా బలవంతులమైన మనము, మనలను మనమే సంతోషపరచుకొనక, బలహీనుల దౌర్బల్యములను భరించుటకు బద్ధులమైయున్నాము.

**4. ఒకని భారములు నొకడు భరించాలి:- గలతీ 6:2**

ఒకని భారములు నొకడు భరించి, యీలాగు క్రీస్తు నియమమును పూర్తిగా నెరవేర్చుడి.

**ముగింపు:-**

యేసు క్రీస్తు నామమును ధరించడము మాత్రమే కాదు, ఆయన నామమును భరించే వారముగా ఉండాలి. ఆయన కొరకు నిందలు భరించాలి. తోటి విశ్వాసులలో బలహీనులైన వారి బలహీనతలు భరించాలి. విశ్వాసుల భారములు భరించాలి.

**అలా భరించి ప్రభు రాజ్యములో ప్రవేశించుటకు ప్రభువు కృప దయ చేయును గాక.**